

బొగ్గుగని కార్మిక సంఘం
నేతగా కొప్పుల ఎన్నిక 4 లో..

# నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


## రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | గురువారం | 21- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 79 | పేజీలు : 8 | వెల : 4/-


# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను మంజూరు చేశారు. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్‌సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ సీఎంపై వ్యక్తి దాడి!

- హస్తినలో అనూహ్య ఘటన
- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టిన యువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి
- పోలీసుల అదుపులో నిందితుడు
- రాజ్‌కోట్ వాసిగా గుర్తింపు

4 లో..



జస్టిస్ ఘోష్ కమిషన్‌పై
## హైకోర్టు విచారణ

- నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషను దాఖలు చేశారు.

2 లో..



## ప్రజాప్రతినిధులకు నెల గండం!



- 30 రోజులు జైలుల్లో ఉంటే పదవి ఊస్టే
- పీఎం నుంచి సీఎం, మంత్రులకూ వర్తింపు
- లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన అమిత్‌షా
- బిల్లు ప్రతులు చించిన విపక్ష నేతలు
- రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన
- ఆన్‌లైన్ గేమ్‌లపై బిల్లుకు కూడా ఆమోదం

**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :**
తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా.. కీలకమైన బిల్లును అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టారు.అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం

మిగతా 2వ పేజీలో..

### సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

- సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు
- విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

3 లో..



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు
- సెప్టెంబర్ 9న పోలింగ్, ఫలితాలు

ఎన్‌డీఏ అభ్యర్థి వెనుక ఆర్‌ఎస్‌ఎస్

4 లో..





## యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక

3 లో..

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

- త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం
- మంత్రి పొంగులేటి వెల్లడి

3 లో..

సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది.



## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూలు కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

2 లో..

## ఎకరా 70 కోట్లు!

- కూకల్‌పల్లి ఏరియాలో ఈ- వేలంలో పలికిన ధర
- 7.8 ఎకరాల భూములు దక్కించుకున్న గోద్రెజ్
- హౌసింగ్ బోర్డుకు రూ.547 కోట్ల మేర సమకూరిన ఆదాయం



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
హైదరాబాద్ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఉత్తేజం కల్గించేలా , ఈరంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రతిష్టాత్మకమైన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ , అశోక బిల్డర్ సంస్థలు కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు కాలనీ లో 7.8 ఎకరాల విస్తీర్ణంలోని భూమిని కొనుగోలు చేయడానికి పోటీ పడ్డాయి. హౌజింగ్ బోర్డు బుధవారం నాడు పారదర్శకంగా ఈ - వేలం ద్వారా ఈ భూములను విక్రయించింది. ఈ భూమిని ఎకరం రూ.70 కోట్ల ధరతో ఈ భూములను గోద్రేజ్ సంస్థ ముందుకు కొనుగోలు చేసింది. గోద్రేజ్ సంస్థ ప్రవేశం ద్వారా హైదరాబాద్ పరిసరాల్లో రియల్టీ రంగం మంచి జోరందుకుని, పురోభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని అంటున్నారు. హై-టె-క్ సిటికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలు ఉండగా, తాజాగా గోద్రేజ్ ఆధ్వర్యంలో మరో

మిగతా 2వ పేజీలో..



## సమ్మక్కకు సర్కారీ మొక్కు రూ.150కోట్లు

- జాతరలో ఏర్పాట్లుకు ప్రభుత్వం నిధులు విడుదల
- ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ

2 లో..



## పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు

3 లో..

## భద్రాజల గోదావరి

- పోటెత్తిన వరద నీటితో ఉగ్రరూపం
- ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ
- కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ
- నాగార్జున సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలకు జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జున సాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటి మట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగానమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు

మిగతా 2వ పేజీలో..



## యూరియా వస్తోంది!

- వారంలో రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నులు
- ఇప్పటికే యూరియా సరఫరాకు కేంద్రం ఆదేశం
- యూరియా కొరతపై స్పందించిన మంత్రి తుమ్మల
- కెటిఆర్ విమర్శల్లో అర్థం లేదని వ్యాఖ్య

2 లో..

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

- నకిలీ మందుల అమ్మకాలపై కఠిన చర్యలు
- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ- అధికారులతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

- ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ
- సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**




హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్, ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు

మిగతా 2వ పేజీలో..

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలుఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లా వేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే..ఆనాడు అర్ధరాత్రి బాయి కాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతు వేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.



## ప్రజాప్రతినిధులకు నెల గండం!

మొదటిపేజీ తరువాయి..

చోటుచేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజువారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

## ఎకరా 70 కోట్లు!

మొదటిపేజీ తరువాయి..

ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్టు రానున్నది. కూకట్ పల్లిలోని 7.80 ఎకరాల భూములను ఈ-వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు గత నెలలో నోటిఫికేషన్ ఇచ్చింది. బుధవారం నాడు ఆన్ లైన్ పారదర్శకంగా నిర్వహించిన వేలం పాటలో దేశ వ్యాప్తంగా పేరుగాంచిన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో, ప్రెస్టీజ్ అశోకా బిల్డర్స్ సంస్థలు పాల్గొన్నాయని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం తెలిపారు. సుమారు మూడున్నర గంటల పాటు- నిర్వహించిన ఈ వేలం పాటలో ఎకరాకు రూ .40 కోట్లు- కనీస ధరగా నిర్ణయించగా, బిడ్డర్లు 46 సార్లు ధరను పెంచుతూ వేలంలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో ఇందులో గోద్రేజ్ సంస్థ అత్యధికంగా ఎకరానికి 70 కోట్లు- చెల్లించడానికి ముందుకు వచ్చి భూములను దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూముల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇలా భూముల విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం కల్గించే గృహ నిర్మాణ పథకాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన టౌన్ షిప్ లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి 70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్ షిప్ లో మొత్తం 194 ఫ్లాట్లు- ఉన్న రెండు టవర్లను (112 ఫ్లాట్లు-, 72 ఫ్లాట్లు-), గాజుల రామారం లోని 112 ఫ్లాట్ లు ఉన్న ఒక టవర్ ను బుధవారం నాడు లాటరీ ద్వారా కేటాయించారు. పోచారంలోని నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ 1650/ధరను, గాజులరామారంలోని వాటికి రూ 1995/ను నిర్ణయించారు. ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎన్ టి పిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కు రూ.13.78 కోట్లకు, 122 ఫ్లాట్లు- ఉన్న మరో టవర్ ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టు వారికి రూ30 కోట్ల మొత్తానికి లాటరీ ద్వారా కేటాయించారు. అలాగే గాజులరామారం లోని 112 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎఫ్ సి ఐ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారికి రూ. 26.33 కోట్ల మొత్తానికి కేటాయించారు.

## భద్రాజల గోదావరి

మొదటిపేజీ తరువాయి..



భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు



ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు



**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ-సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా కొరతపై స్పందించిన మంత్రి తుమ్మల

- ఇప్పటికే యూరియా సరఫరాకు కేంద్రం ఆదేశం
- కెటిఆర్ విమర్శల్లో అర్థం లేదని వ్యాఖ్య



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో యూరియా కొరతపై కేటీఆర్ విమర్శలకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్ ఇచ్చారు. ఈ వారంలోనే రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖను కోరినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రైతాంగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు చేపట్టిన ఆందోళన ఫలితంగా ఈ చర్యలు ప్రారంభమయ్యాయని తుమ్మల వ్యాఖ్యానించారు. కోరమాండల్ ఇంటర్నేషనల్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి, మూడు షిప్‌మెంట్లలో యూరియా సరఫరా చేయనున్నట్టు వెల్లడించారు. యూరియా కొరతపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమైనవి అని తుమ్మల తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బఫర్ స్టాక్స్ లేకపోవడం వాస్తవం కాదని, యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వ జాప్యం కారణమని స్పష్టం చేశారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

- నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం



**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని మాయమాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గద్దం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐబిటి క్యాపిటల్ టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు అధికారులు గుర్తించారు.

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహరించాలని నిర్దేశించారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు.

## ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట - నేటి ప్రభాత సూర్య :** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

- సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు
- విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్



- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ- - నేటి ప్రభాత సూర్య :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటుకు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

## పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర పోలీసులు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చారు. మావోయిస్టు ఉద్యమంలో కీలక స్థానంలో ఉన్న ఇద్దరు ముఖ్య వ్యక్తులు తాజాగా పోలీసుల వలలో చిక్కారు. అందులో రాష్ట్ర కమిటీ- సభ్యురాలు సునీత ఒకరు. ఆమె మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ భార్యగా గుర్తించారు. సుదీర్ఘకాలంగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్న సునీత అరెస్టు మావోయిస్టు నేతృత్వానికి పెద్ద దెబ్బగా పోలీసులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మరో మావోయిస్టు నాయకుడు చెన్నూరి హరీష్ కూడా స్వచ్ఛందంగా లొంగిపోయాడు. మావోయిస్టు కదలికలు ఎక్కువగా ఉన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిణామం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఆయన లొంగిపోవడమే కాకుండా, ఇప్పటి వరకు మావోయిస్టుల కార్యకలాపాలపై తనకు తెలిసిన విషయాలను అధికారులకు వెల్లడిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ తాజా పరిణామాలు మావోయిస్టుల భవిష్యత్ వ్యూహాలకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు బలగాలను సమీకరించే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, అగ్రనేతల అరెస్టులు, లొంగిపోవడం వారిలో ఆందోళనను పెంచుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర పోలీసులు ఇప్పటికే మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను మరింత వేగవంతం చేశారు. అడవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లను కట్టుదిట్టం చేస్తూ, భూగర్భంలో దాక్కున్న ఇతర నేతలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో సునీత అరెస్టు, హరీష్ లొంగిపోవడం మావోయిస్టు కదలికలను బలహీనపరిచే అవకాశం ఉందని అధికారులు విశ్వసిస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

- రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి సమీక్ష




**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను దృష్టి పెట్టుకుని ఇక్కడ స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. స్పెషల్ సమ్మరీ రివిజన్ షెడ్యూల్‌పై ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ బుధవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ఉంటుందని ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూలై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు క్లెయిమ్స్, అబ్జెక్షన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ లోపు క్లెయిమ్స్, అబ్జెక్షన్ల డిస్పోజల్ ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 30వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా పబ్లికేషన్ ఉంటుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రివిజన్‌లో సహకరించాలని ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, తెలుగుదేశం, ఎంఐఎం, బహుజన సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ, సీపీఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్వరలో అంగన్‌వాడీల్లో అల్పాహారం: సీతక్క

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ చిన్నారులకు త్వరలో అల్పాహారం పథకం ప్రారంభించనున్నట్లు- తెలంగాణ మహిళ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్‌లోని 139 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశామని.. దీంతో 30 శాతం హాజరు పెరిగిందని చెప్పారు. ప్రతి చిన్నారికీ ఉదయం 100మి.లీ పాలు సరఫరా చేసే ఆలోచన ఉన్నట్లు- తెలిపారు.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

- త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం
- మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.



# యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్



అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

## గిరిజన తండాల్లో రోడ్లు, మౌలిక వసతులకు పెద్దపీట

- గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు
- ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై-కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతరశాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి తెలిపారు.



## సీవీఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సామర్థి ప్రవీణ్‌కు డాక్టరేట్

### గవర్నర్ జిష్ణుదేవ్ చేతులమీదుగా స్వీకరణ


**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య :** ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సామర్థి ప్రవీణ్ ఓయూ డాక్టరేట్ అందుకున్నారు. వర్సిటీలో నిర్వహించిన కాన్వకేషన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా ఆయన తన పట్టా స్వీకరించారు. సివిల్ ఇంజినీరింగ్‌లో దశాబ్దానికి పైగా అనుభవం ఉన్న ప్రవీణ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ మోలుగారం కుమార్ మార్గదర్శకత్వంలో'మోడలింగ్ ఆఫ్ ట్రావెల్ బిహేవియర్ ఇన్ లీజర్ ట్రావెల్, ఏ కేస్ స్టడీ ఆఫ్ ఇండియన్ సిటీస్' అనే అంశంపై ఆయన తన పరిశోధన చేశారు. యాచారం మండలం చింతుల్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో ప్రవీణ్ జన్మించారు.



ఆర్థిక సమస్యలున్నప్పటికీ చిన్నప్పటి నుంచి కష్టపడి చదివిన ప్రవీణ్.హైదరాబాద్ సీబీఐటీలో బీటెక్ పూర్తి చేశారు. ఐఐటీ రూర్కీలో ఎంటెక్ చేశారు. ప్రవీణ్ డాక్టరేట్ సాధించడం పట్ల గ్రామస్థులు, మిత్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

- ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు
- మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
- యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం
- అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్



హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య : ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేడు. మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి..ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్రప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని, బీసీల విషయంలో మాపార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు అంటూ ప్రశ్నించారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
EDITORIAL ఎడిటోరియల్
గురువారం 21-08-2025




## బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.

# సంపాదకీయం

## పేదలపక్షపాతి.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి

*ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధాన మంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి.*

*ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం. ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది.*

*ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు.*

*2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించరాదని పేర్కొన్నారు.*

*హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు కనపడుతోంది.*

*జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలావాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.*

## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

- **అవసరమైతే నియంత్రణ విధించండి**
- **అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి**




**న్యూఢిల్లీ,నేటి ప్రభాత సూర్య :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది.

# ఢిల్లీ సీఎంపై వ్యక్తి దాడి!

- హస్తినలో అనూహ్య ఘటన
- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

### నిందితుడు రాజ్‌కోట్ వాసి

దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జి భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికా రులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈ సంద ర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపి స్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసా నికి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం.

# రాధాకృష్ణన్ వెనుక ఆర్‌ఎస్‌ఎస్



- **ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికలో ప్రధానపాత్ర**
- **మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్**

**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :** మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు.

తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్‌ఎస్‌ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ అద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల అద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావండతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.



### రాధాకృష్ణన్ నామినేషన్

**ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ హాజరు**

**న్యూఢిల్లీ :** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు.

నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక


## న్యూ శివ ఐ కేర్ ఆప్టికల్స్ ప్రారంభించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్ష రెడ్డి




**నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పిడిచేడు రోడ్డు లో బుధవారం ప్రోపరేటర్ సుధాకర్ ఆధ్వర్యంలో శివ ఐ కేర్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవం చేసిన అంక్షారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ లో ఐ కేర్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవం చేయడంచాలా సంతోషం అన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రోప్రేటర్ సుధాకర్ మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీ గల కంప్యూటర్ మిషన్స్ ఉన్నాయి. కంటి డాక్టర్ కూడా అందుబాటులో ఉంటాడు మా షాపులో కంటి అద్దాలు కూడా తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయి కాబట్టి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి,పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి,జంగం రమేష్ గౌడ్,అర్ గాడి పల్లి శ్రీనివాస్, నక్క రేగొండ ,మజీద్ కమిటీ అధ్యక్షులు మతిన్ ప్రేమ్ కుమార్, నరేష్ గౌడ్,బాలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతన్నలు



**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో రైతులు యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగైదు రోజుల నుండి యూరియా కోసం పొలం పనులను వదిలేసి ఉదయం నుంచి ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వడం లేదంటూ, తమ గోడును ఎవరూ పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్దగల ఎరువుల కేంద్రం వద్దకు తిరుగుతూ ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం సరిపడా ఎరువులు ఇవ్వడం లేదని ప్రభుత్వం పై మండిపడ్డారు. గత బిఆర్ఎస్ పాలన పదేళ్ల పాలనలో ఎరువులకు ఎలాంటి కొరత లేకుండా కేసీఆర్ రైతులను రాజుల చూసుకున్నారని,కానీ ప్రస్తుతం రేవంత్ సర్కారు. రైతు వ్యతిరేక పాలన కొనసాగుతుందని, కనీసం రైతులకు సరిపడా యూరియా కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యంచేసుకొనిరైతులకునచ్చజెప్పడంతోరైతులుధర్నా విరమించారు.

## తెలంగాణ భవన్‌లో టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ సమావేశం

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గౌరవాధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక




**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య హైదరాబాద్, ఆగస్టు 20:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కార్యవర్గ సమావేశం బుధవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన నేతలు, కార్మిక సంఘం ప్రతినిధులు కొప్పుల ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యేలు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ ఎన్నో ఏళ్లుగా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారని, ఆయన అనుభవం, మార్గదర్శకత్వం టీబీజీకేఎస్ కు మరింత బలం చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు.



## మర్కుక్ మండల విద్యాధికారి వెంకట రాములు

### మర్కుక్ మండల విద్యాధికారి వెంకట రాములు



**నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** మర్కుక్ మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి లోటాస్,ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు గా రామక్రిష్ణ రెడ్డి , భూపతి రెడ్డి, వ్యవహరించారు. ఇందులో ప్రతీ పాటశాల నుండి ఒక ఉపాధ్యాయుడు, షెర్ప్ డ్వాక్రా మహిళల సంఘాల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లు, క్లస్టర్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఇంత వరకు మర్కుక్ మండలములో అన్ని గ్రామాల నుంచి సర్వే ద్వారా 1666 మంది నిరక్షరాస్యులు,136 మంది విద్యా వాలంటీర్ టీచర్ ను ల ను గుర్తించి యాప్ లో నమోదు చేయడం జరిగింది. పది మందికి ఒక వాలంటీర్ టీచర్ చొప్పున బ్యాచింగ్ చేసి గ్రామంలో సెంటర్లు ఏర్పాటు చేసి సాయంత్రం సమయంలో బోధన చేయాలని మర్కుక్ మండల విద్యాధికారి వెంకట రాములు, తెలిపారు. మండల స్థాయిలో శిక్షణ పొందిన వారు గ్రామ స్థాయిలో శిక్షణ వాలెంటర్ టీచర్ ల కు బోధన మెళుకువల గురించి చెప్పి 100రోజు లలో,200 గంటల సమయములో ప్రాథమిక అక్షరాస్యత సాధించాలని కోరారు. దీనికి సంబంధించిన లెర్నింగ్ మెటీరియల్ సప్లై చేయబడును. కేంద్రాలు సెప్టెంబర్ 8న అక్షరాస్యత దినోత్సవం రోజు నుండి ప్రారంభం అవుతుంది. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో బాగంగా డ్రాపౌట్ అయిన విద్యార్థులు,10వ, తరగతి పూర్తి చేసి ఆపిన వారు ఇంటర్మీడియట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట సెంటర్ లో ఈ నెల 28 వరకు ఫీజు చెల్లించాలని, వీరిని మోటివేట్ చేసి ఫీజు చెల్లించునట్లు చేయాలని సూచించనైనది. బహుళ ప్రచారం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల ఏ పి ఎం యాదగిరి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి ప్రధానోపాధ్యాయులు లతి సైదా , ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ల నుండి ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు ,క్లస్టర్ కో ఆర్డినేటర్లు కవిత, నాగరాజు, హరిచంద్ , కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్



### సీతారాముల కళ్యాణం జరిపించిన మ్యాకల చంద్రకళ కనకయ్య ముదిరాజ్ దంపతులు ఘనంగా పునర్వసు నక్షత్రం పూజలు



**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. బిఆర్ఎస్ బి సి సెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతా రామచంద్ర మూర్తి అనుగ్రహం ఉండాలని, శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతుందని, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, చక్కగా రాములోరి కళ్యాణం నిర్వహించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులకు దేవదేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో గజ్వేల్ షీ టీం బృందం అవగాహన




**నేటి ప్రబాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నూతనంగా మహిళలకు పొందుపరిచిన చట్టాల గురించి షీ టీం బృందం నిర్వహిస్తున్న విధుల గురించి, గజ్వేల్ షీ టీం బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి షీ టీం నిర్వహిస్తున్న విధుల గురించి షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే పలు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలతో వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్తు అంతా బాగుపడుతుందని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి సాధించాలని చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. గ్రామాలలో ఎవరైనా చిన్న పిల్లలను మరియు మహిళలను వేధిస్తే వెంటనే డయల్ 100 కు లేదా సిద్దిపేట షీ టీం వాట్సాప్ నెంబర్ 8712667434 కు ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. షీ టీం బృందం మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని మహిళల భద్రతే మా ముఖ్య బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఏఎస్ఐ అమృత్, కానిస్టేబుల్ రామచంద్ర రెడ్డి మహేష్, మల్లేష్, మహిళా కానిస్టేబుల్ శ్యామల, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాల్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఐఐటీ, నీట్ శిక్షణ తరగతులు




**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, ప్రతిభావంతులైన విద్యార్థుల భవిష్యత్ విద్యార్హతల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త అడుగు వేసింది. ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. బుధవారం మంచిర్యాల రాజీవ్ నగర్ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సమగ్ర శిక్షా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ “గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కూడా ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సీటు సాధించే అవకాశాన్ని కల్పించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఖాన్ అకాడమీ ద్వారా అందించే డిజిటల్ క్లాసులు, పాఠ్యాంశాలు, మార్గదర్శకాలు విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపకులు, సబ్జెక్టు నిపుణులు పాల్గొన్నారు. విద్యార్థులకు మౌలిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉచిత శిక్షణ అందించి, భవిష్యత్‌లో వైద్య, ఇంజినీరింగ్ రంగాల్లో మరిన్ని ప్రతిభా వంతులను తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు

### వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు శివులు



**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు మూడు రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల వలన పాఠశాల ముందు గుంతల్లో నీళ్ళు నిండి ఉన్నాయి. ఈ సమస్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివులు దృష్టికి రాగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ తో మాట్లాడి మున్సిపల్ సిబ్బందితో సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివులు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మా వార్డులోని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఇషా రెస్టారెంట్‌ను సందర్శించిన జూపల్లి కృష్ణారావు




**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బైపాస్ రోడ్‌లో ఇటీవల ప్రారంభమైన ఇషా రెస్టారెంట్ ను బుదవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, వెడ్మ బొజ్జు సందర్శించి భోజనం టీ సేవించి అనంతరం రెస్టారెంట్ యాజమాన్యం నిరాజ్,వేణు గౌడ్, నాగరాజు గౌడ్, మహేష్ గౌడ్ సాయిరాం గౌడ్ అభినందనలు తెలిపారు. చక్కటి నాణ్యమైన రుచికరమైన భోజనం అందించి వినియోగదారుల మన్ననా పొందాలని అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందికి జరిమానా

**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 11, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజున గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ₹ 17,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవ దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ట్రాక్టర్‌తో బస్సు తరలింపు .. యాత్రికుల రక్షణకు చర్యలు

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రబాతా సూర్య. ఆగష్టు. 20:** వాసులు తీర్థయాత్రలకు బయలుదేరిన బస్సు మధ్యలోనే చెడిపోవడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. భారీ వర్షాల ప్రభావంతో రహదారులు బురదమయమై ఉండటంతో బస్సు పూర్తిగా నిలిచిపోయి ఎటూ కదలలేని స్థితికి చేరింది. దీంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే స్థానిక అధికారులు అక్కడికి చేరుకుని పరిష్కార మార్గాలను అన్వేషించారు. బస్సును కదిలించడానికి మార్గం లేకపోవడంతో ట్రాక్టర్ సాయంతో బస్సును సురక్షిత ప్రదేశానికి తరలించారు. యాత్రికులు ఆందోళన చెందకుండా వారికి అవసరమైన సహాయం అందజేశారు. అదే సమయంలో జిల్లా అధికారులు మహారాష్ట్ర ( ఎం. హెచ్ ) అధికారులతో సంప్రదింపులు జరిపి యాత్రికులు సురక్షితంగా తమ స్వస్థలాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం బస్సుకు మరమ్మతు పనులు జరుగుతున్నాయి. మరమ్మతులు పూర్తి అయిన వెంటనే యాత్రికులను తిరిగి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంఘటనతో కొంతసేపు యాత్రికులు ఆందోళనకు గురైనా, అధికారుల చొరవతో సమస్య తీరడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# మంచిర్యాల కలెక్టర్ దీపక్ ఆదేశాలు .. రహదారుల మరమ్మతు పనులు వేగవంతం చేయాలి






మంచిర్యాల:జిల్లా.. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన భీమారం మండలం గర్రెపల్లి సమీపంలోని రహదారిని పరిశీలించి, అవసరమైన పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు, కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాలేజ్ రోడ్డులోని నది పరివాహక ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముమ్మర చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అకాల వర్షాలతో ఇళ్లలోకి నీరు .. ప్రజలు తీవ్ర ఇబ్బందులు

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:
చెన్నూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అకాల వర్షం కారణంగా మాడలల్లో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ కష్టాల్లో మునిగిపోతుంటే, స్థానిక అధికారులు మాత్రం తూతూ మంత్రంగానే పనులు చూసుకుంటూ వెళ్లిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరడంతో ఆహారం, తాగునీరు, రోజువారీ అవసరాలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో అధికార పార్టీ పెద్ద కుర్చీ నాయకుడు కూడా ప్రజల కష్టాలను పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. “ఇదేనా మన నియోజకవర్గ అభివృద్ధి?” అంటూ పట్టణం మరియు నియోజకవర్గ ప్రజలు నాయకులను నిలదీస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు ఎటువంటి చర్యలు కనిపించకపోవడంతో ఆగ్రహ స్వరాలు మరింత పెరుగుతున్నాయి.

## మేడారం జాతరకు రూ.150 కోట్లు మంజూరు

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:



మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న మేడారం మహా జాతరను గతంలో ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నిర్ణయంపై మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. జాతరకు హాజరయ్యే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు, రవాణా, తాగునీరు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లకు నిధులు వినియోగించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మహా జాతరకు రాష్ట్రం మాత్రమే కాకుండా దేశం నలుమూలల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, ఈసారి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి జాతర ఏర్పాట్లు చేపడుతోంది.

## పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి మానవత్వంతో సాయం చేసిన అధికారులు



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 20):
కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామం, గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న జోగన్నగూడెం రమేష్ ఆకస్మికంగా మరణించడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో మృతుడి దహన సంస్కారాల కోసం గ్రామ పంచాయతీ తరఫున మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కిష్టయ్య , పంచాయతీ కార్యదర్శి సందీప్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్మికుడి సేవలను గుర్తించి మానవత్వంతో ముందడుగు వేసిన అధికారులు, బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి తమ సానుభూతి తెలిపారు.

# మందమర్రి సర్కిల్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల విజ్ఞప్తి

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతసూర్య.ఆగష్టు. 20:మందమర్రి : వినాయక నవరాత్రులు శాంతియుత వాతావరణంలో జరగా లని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తూ, భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా తప్పనిసరిగా ఆన్‌లైన్ లోనే అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
తెలంగాణ పోలీసుల అధికారిక వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, శోభాయాత్రలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖా స్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసేటప్పుడు మం డపం వివరాలు, కమిటీ సభ్యుల వివరాలు, విగ్రహ ప్రతిష్ట తేదీ, నిమజ్జన సమయం, వాహన వివరాలు, వాలంటీర్ల పేర్లు వంటి సమాచారాన్ని పూర్తి స్థాయిలో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు.
సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మండపాల బాధ్యత పూర్తిగా నిర్వాహకులదేనని, విద్యుత్ అనుమతులు తప్పనిసరిగా సంబంధిత శాఖ నుండి పొందాలని సూచించారు.
ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయా లని తెలిపారు.రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వినియో గించరాదని, డీజేలకు పూర్తిగా నిషేధం విధించబడిందని గుర్తుచేశారు.అగ్ని ప్రమాద నివారణ చర్యగా నీటి బకెట్లు, ఇసుక బస్తాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని చెప్పారు.మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు, అన్యమతాలపై వ్యాఖ్యలు చేయడం లేదా పాటలు పెట్టడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు.
అదనంగా, ప్రతీ మండపంలో వాలంటీర్లు 24 గంటల పర్య వేక్షణలో ఉండాలని, అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనబడితే వెంటనే డయల్ 100కు సమాచారం అందిం చాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే పుకార్లను నమ్మకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు.
పండుగ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్యఆగష్టు. 20:
చెన్నూర్ నియోజకవర్గం రామకృష్ణాపూర్‌లోని బి జోన్ చవుక్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజాస్వామ్య బలపాటుకు, యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేయడానికి రాజీవ్ గాంధీ గారు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని గుర్తుచేశారు. ఐటీ మరియు కమ్యూనికేషన్ రంగాలకు పునాదులు వేసి, భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాన మంత్రి యువ వికాస్ పథకం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, రుణాల ద్వారా ఆర్థిక వెసులు బాటు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధి దిశగా పునాదులు వేసి, భారత జాతీ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచిన మహానేత అని కొనియాడారు.కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఈ వేడుకలో పాల్గొని రాజీవ్ గాంధీ గారి సేవలను స్మరించుకున్నారు.




## రాళ్లవాగుపై వంతెన నిర్మాణం కోసం డిమాండ్



మంచిర్యాల జిల్లా.నేటిప్రభాతసూర్య.ఆగష్టు. 20:
మందమర్రి పట్టణంలోని 24వ వార్డు ఊరు మందమర్రిలోని రాళ్లవాగును గ్రామస్థులతో కలిసి సందర్శించిన తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరు మందమర్రి గ్రామం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ వర్షం కురిసిన ప్పుడల్లా రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఊరు మందమర్రితో పాటు మామిడిగూడెం, తెనుగుగూడెం, ధర్మారం, పెద్ద ధర్మారం గ్రామాల ప్రజలు నిత్యవసరాల కోసం, విద్యార్థులు పాఠశాలకు, రోగులు ఆసుపత్రులకు వెళ్లే సందర్భాల్లో వాగు దాటలేక 12 కిలోమీటర్లు దూరంగా ఉన్న కాసిపేట బావి మార్గం ద్వారా తిరిగి రావాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సమస్యను పరిష్కరించడానికి స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి సింగరేణి సేఫ్ నిధుల ద్వారా రాళ్లవాగు పై పై వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాసాల సంపత్ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్కే జయ, జూపాక సంధ్య, సామ నాగేష్, చట్టపల్లి రాజేష్, సత్యనారాయణ, పారుపల్లి శ్రీను, రమ మమత, జ్యోతి, గ్రామస్తులు తిరుపతి, శారద, నాగమణి, రమేష్, కిషన్, బాలరాజు, అఖిల, వెంకటస్వామి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ఎల్ఐసి కార్యాలయం ముందు ఏజెంట్ల ధర్నా

మంచిర్యాల,జిల్లా. నేటి ప్రభాతా సూర్య.ఆగస్టు 20:
చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్లను యాజమాన్యం తక్షణమే ఆమోదించి అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఏజెంట్లు ధర్నా చేపట్టారు.
ఏజెంట్లు మాట్లాడుతూ, ఎల్ఐసి అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, గ్రూప్ టర్మ్ ఇన్సూరెన్స్ వయో పరిమితిని 69 సంవత్సరాల నుండి 80 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అదేవిధంగా, ఏజెంట్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, కనీస పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలని, అందరికీ మెడిక్లైమ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీమా వ్యాప్తికి నిరంతరం కృషి చేస్తున్న ఏజెంట్ల సంక్షేమం కోసం యాజమాన్యం సత్వర చర్యలు తీసుకోవాలని వారు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాదాసు శ్రీనివాస్, డివిజన్ నాయకులు రాజబాబు రెడ్డి, బ్రాంచ్ నాయకులు తిరుపతి, కుమారస్వామి, సుధాకర్, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, వేణు, నరసింహా రెడ్డి, భూమయ్య, రమేష్, ఆశీర్వ్వల్సన్, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఏజెంట్ల నిరసనకు సంఘీభావం తెలుపుతూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు ఆర్. రాజేశం, ఏ. తిరుపతిరెడ్డి, మోర చరణ్ కుమార్ హాజరయ్యారు.




## జాతీయస్థాయి వాలీబాల్‌కు ఎంపికైన కార్మెల్ విద్యార్థి

### ఎస్ జి ఎఫ్ 15 సంవత్సరాల విభాగంలో ఎంపిక



మంచిర్యాల్ జిల్లా. నేటి ప్రభాత సూర్య.ఆగస్టు 20:
స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో హైదరాబాదులో జరిగిన వాలీబాల్ పోటీలలో మంచిర్యాల కార్మెల్ హై స్కూల్ కు చెందిన కే సాయి దీక్షిత్ పదవ తరగతి జాతీయస్థాయి కి ఎంపికయ్యాడు జాతీయ స్థాయి పోటీలు ఈనెల 23వ తేదీన పూణేలో జరగనున్నాయి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు వీరిలో సాయి దీక్షిత్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు ఈ సందర్భంగా కార్మెల్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సారూప్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, సిస్టర్ సోఫీ, వ్యాయామ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, అనిల్, చిరంజీవి, శ్రీలత బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సంతాపం



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:
మందమర్రి పట్టణంలోని మార్కెట్ వ్యాపారస్తులైన బాలాజీ గిఫ్ట్ సెంటర్ యజమాని తండ్రి జగన్నాథ్ రాఠి గారు నేడు అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా చెన్నూర్ మాజీ శాసన సభ్యులు, మాజీ విప్ నల్లాల ఓదెలు గారు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్నాథ్ రాఠి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## వ్యవసాయ పనిముట్లపై రాయితీ

**-రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**-మండల వ్యవసాయ అధికారి ఏ రవినాథ్**

**-రైతుల అభివృద్ధి కోసం కృషి**

యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 20):
యాచారం మండలంలో రైతులకు వ్యవసాయ యంత్రాల పై రాయితీలు, ఇస్తున్నా మని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ యంత్రీకరణ పథకంలో భాగంగా.. వ్యవసాయ యంత్రాలైన బ్యాటరీ, పవర్ ఫుల్ పంప్ ,కల్తీ వెటర్లు, కేజ్ వీల్స్, రోటో వెటర్లు, ట్రాక్టర్ తో విత్తనాలు, ఎరువులు వేసే డ్రిల్లు వీటిపై రాయితీ కల్పిస్తున్నాం అని తెలిపారు. చిన్న , సన్న కారు ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీ వర్తించెను. అవసరమైన సాగు చేసే రైతుల నుండి దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తులతో పాటు పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజు ట్రాక్టర్ తో నడిచే పనిముట్లకు ట్రాక్టర్ ఆర్సి లను గత పరచాలని, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వసంతకు ఇవ్వాలని ఆయన కోరారు.



# సిపిఐ రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్లిన మంచిర్యాల జిల్లా నాయకులు



**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 20 (ప్రభాత సూర్య):** మేడ్చల్ జిల్లా కుతుబుల్లాపూర్ మండలం గాజులరామారంలో బుధవారం ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నుంచి పలువురు ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు తరలి వెళ్లారు. ఈ మహాసభలకు హాజరైన వారిలో రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, బి.కె.ఎం.యు. జాతీయ సమితి సభ్యుడు అక్కపెల్లి బాపు, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ ఉన్నారు. అదే విధంగా ఏఐకెఎస్ జిల్లా అధ్యక్షులు-కార్యదర్శులు మేకల రాజేశం, కొండు బానేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్ తదితరులు కూడా రాష్ట్ర మహాసభలకు వెళ్లారు.
మహాసభలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వందలాది ప్రతినిధులు, నేతలు పాల్గొంటుండగా, ప్రజా సమస్యలు, కార్మిక రైతు సమస్యలు, ప్రజా ఉద్యమాల భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుగనున్నాయని కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలిపారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:** నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ శాఖ రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు కొత్త మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసింది.
ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ఈ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాల సాయంతో నేరస్థలంలోనే రక్తమరకలు, వ్రేలిముద్రలు, ఇతర సాక్ష్యాలను సేకరించి తక్షణ పరీక్షలు నిర్వహించవచ్చు. దాంతో దర్యాప్తు ప్రక్రియ మరింత వేగవంతం అవుతుంది. రామగుండం పోలీసులకు ఇది పెద్ద ఉపయోగం కానుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, ఏఆర్



ఏసీపీ ప్రతాప్, ఏ.రాము, ఆర్ఎఫ్ఎస్ఎల్ మంచిర్యాల్ అసిస్టెంట్ డైరెక్టర్, ఇన్స్పెక్టర్లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, ఆర్ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్‌తో పాటు క్లూస్ టీమ్, ఆర్ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరాస్యులను చేయడం అందరి బాధ్యత

**ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో**

**.మండల విద్యాధికారి మాధవరెడ్డి**



**నేటి ప్రభాత సూర్య గజ్వేల్ / నియోజకవర్గ ప్రతినిధి:** సమాజంలోని నిరక్షరాస్యుని అందరిని అక్షరాస్యులు చేసే బాధ్యత అందరూ తీసుకోవాలని మండల విద్యాధికారి ఎం. మాధవరెడ్డి కోరారు. బుధవారం జగదేపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో నవభారత్ సాక్షరత కార్యక్రమం ఉల్లాస్ పై మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామైక్య సంఘాల నాయకులకు ,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గుర్తించిన నిరక్షరాస్యులను వలంటీర్లకు జతపరిచి అభ్యసనా కార్యక్రమాలను ప్రారంభించేందుకు సన్నద్ధులు కావాలని సూచించారు. గ్రామాల్లో 8వ తరగతి ఆపైన చదువుతున్న విద్యార్థులు, పట్టభద్రులు, విశ్రాంత ఉద్యోగులు, ఇతర విద్యావంతులు, సామాజిక చైతన్య కేంద్రాలలో సేవా భావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ స్వచ్ఛంద బోధకులు, అభ్యాసకులకు అనుకూల సమయంలో బోధన నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ ప్రభుత్వేతర పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ భవనాలు, ఉన్నత విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, స్థానిక సాంస్కృతిక కేంద్రాలు, గ్రంథాలయాల వంటి వాటిని సామాజిక చైతన్య కేంద్రాలుగా ఉపయోగించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంటరీ టీచర్ గా పాల్గొనె విద్యార్థులకు విద్యా క్రెడిట్లను ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. అక్షర వికాసం, ఇతర బోధనా సామగ్రి, ఉల్లాస్ ఆప్ లేదా ఎస్సీఈఆర్టీ యొక్క దీక్ష పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని, డిటిహెచ్ టీవీ ఛానల్ నెంబర్ 14 లో కూడా ప్రాంతీయ భాషల్లో వయోజన అభ్యాసకుల కోసం పాఠాలు ప్రసారమవుతాయని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత అభ్యసన అనంతరం సర్టిఫికెట్ జారీ చేస్తారని కాబట్టి ఈ కార్యక్రమాన్ని గురించి ప్రస్తుతం శిక్షణ పొందిన ఉపాధ్యాయులు గ్రామైక్య సంఘ నాయకులు ఆయా గ్రామాల్లో స్వచ్ఛంద బోధకులకు ఇవ్వాల్సి ఉంటుందని ఎంఈఓ మాధవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. సైదులు,కె.కనకయ్య,ఏపీఎం నరసయ్య, ఆర్పి రిసోర్స్ పర్సన్స్ శివప్రసాద్, మాణిక్య రెడ్డి,పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ సమావేశం



**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**గౌరవాధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక**

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య హైదరాబాద్, ఆగస్టు 20:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కార్యవర్గ సమావేశం బుధవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం



జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన నేతలు, కార్మిక సంఘం ప్రతినిధులు కొప్పుల ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యేలు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ ఎన్నో ఏళ్లుగా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారని, ఆయన అనుభవం, మార్గదర్శకత్వం టీబీజీకేఎస్ కు మరింత బలం చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు20) :** కేశంపేట మండలంసంగెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది జోగన్నగూడెం రమేష్ అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వారు 5,000 రూపాయలు చొప్పున మొత్తం రూ.10,000 అందజేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చిరు, బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి పక్షాన నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఇబ్రహీం, కుమ్మరి నవీన్, కుమ్మరి సురేష్, పుట్టొనిగూడెం అర్జునయ్య, కందురి చంద్రమౌళి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌వోసీ సీఎంఆర్ ద్వారా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు**

**చెక్కుల పంపిణీ**

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ఇంచార్జ్ (ఆగస్టు 20):** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని పలువురు అత్యవసర వైద్యం కొరకు ఆర్థిక సాయం కోరగా వారి అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు చేయగా కరివేన గ్రామం భూత్పూర్ మండలానికి చెందిన ఎం. చంద్రశేఖర్ రెడ్డి 2 లక్షలు, ఎక్కువైపల్లి గ్రామం కడ్తాల్ మండల్ కు చెందిన జోగు శ్రావణ్ 2లక్షలు, దేవరగద్ర కి చెందిన ఏ.పుష్పలత కు 2 లక్షల 20 వేల ఎల్ ఓ సి లు, మరియు షాద్ నగర్ పట్టణానికి చెందిన జైనాబి, శ్రీనివాస కాలనీకి చెందిన కే. అశోక్,పద్మావతి కాలనీ కి చెందిన వి.ధరణి దేవి బూరుగు గడ్డ తండాకు చెందిన మూడవత మంగమ్మ, దేవునిపల్లి గ్రామానికి చెందిన జి మంజుల, బూర్గుల గ్రామానికి చెందిన లింగారెడ్డిగూడ నరసింహులు, కిషన్ నగర్ గ్రామానికి చెందిన కావేటి మంగమ్మ లకు



మంజూరైన సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్సి కార్యాలయం లో బుధవారం లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కిషన్ నగర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్,దేవుని పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, బురుగు గడ్డ విలేజ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్,దేవునిపల్లి బీఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ యాదయ్య,నగరం శ్రీనివాస్ గౌడ్,జయంత్ రెడ్డి, గోవిందు,మల్లయ్య,సురేష్, మహేష్ ,కుమ్మరి ప్రశాంత్,మంగలి శివ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి యాపల్‌లో విషజ్వరాలు ఉధృతి





**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20::మందమర్రి:** ఇటీవలి వర్షాల కారణంగా మందమర్రి పట్టణంలోని యాపల్ ప్రాంతంలో విషజ్వరాలు విస్తరిస్తున్నాయి. ప్రత్యేకంగా చికెన్ గున్యా లక్షణాలు కలిగిన రోగులు ఎక్కువగా కనిపిస్తున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షంతో పాటు మురికికాలువలు, చెత్త చెదారం పేరుకుపోవడంతో దోమల సంఖ్య గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా యాపల్ ప్రాంతంలో పందుల సంచారం అధికంగా ఉండటం వలన పరిస్థితి మరింత విషమమైందని ప్రజలు చెబుతున్నారు. దాంతో పలువురు జ్వరాలతో ఇళ్లల్లో పడకపట్టాలయ్యారు.
పజలు ఎవరైనా ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. వెంటనే మురికికాలువలను శుభ్రపరచి, దోమల నివారణ చర్యలు చేపట్టి, ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాలను

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:** మందమర్రి పట్టణంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, నాయకులు పైడిమల్ల నర్సింగ్ తదితరులు ప్రసంగించారు. రాజీవ్ గాంధీ గారు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడని, 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రి అయ్యి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని వారు గుర్తుచేశారు. అలాగే, రాజీవ్ గాంధీ గారి ప్రయత్నాల వల్లే భారతదేశానికి ఐటీ రంగం వచ్చిందని, 18 సంవత్సరాల వయసులోనే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనదేనని, బ్యాంకుల జాతీయాకరణలో ఆయన కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం ఎల్లప్పుడూ పేదల కోసం అంకితభావంతో పనిచేసిందని వారు అన్నారు.
సోనియా గాంధీ గారు, రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తూ, ప్రజల కోసం కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజల ఆకాంక్ష అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు, ఎండి సుకూర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, బుర్ర ఆంజనేయులు, మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, మహంతు అర్జున్, బండి శంకర్ గౌడ్, ఎండి చోటే మియా, సట్ల సంతోష్, మంతెన భూమయ్య, సుద్దాల రాజకుమార్, వేముల శ్రీనివాస్, దుర్గం ప్రభాకర్, ఎండి షరీఫ్, సోదరి తిరుపతి, సురేందర్, రాజేష్, గణేష్, లక్ష్మణ్, మల్లేష్, కిరణ్, సతీష్, సాయి, దేవేందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూటీఎస్ మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

**సభ్యత్వ నమోదు ప్రారంభం**

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్(ఆగస్టు 20):** కేశంపేట మండల కేంద్రంలో పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్దన్ యాదవ్ ఉపాధ్యాయులకు పిలుపునిస్తూ ... "ఛలో హైదరాబాద్ కదం కదం కదుపుదాం, సెప్టెంబర్ 1న జరగబోయే పెన్షన్ విద్రోహ దిన మహా ధర్నాలో భాగస్వాములమవుదాం" అన్నారు. ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల న్యాయ హక్కుల కోసం సిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ తప్పనిసరి అని నొక్కి చెప్పారు. ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర సంఘం తలపెట్టిన మహా ధర్నాకు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు అత్యధికంగా తరలివచ్చి తమ ఆవేశం, ఆకాంక్షను చాటాలని కోరారు.



కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ. కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, గౌరవాధ్యక్షులు గోవర్ధన చారి, రాష్ట్ర బాధ్యులు బాలేశ్వర్ తో పాటు అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి నివాళులు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల నాయకులు**

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 20)** బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ,దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు.



కేశంపేట్ మండలంలో భారత మాజీ ప్రధాని, ప్రజాహితానికి అంకితభావంతో పనిచేసిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ జయంతి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ బ్లాక్ అధ్య క్షురాలు జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి కర్ణాకర్ విజయ్ రెడ్డి వై.గిరి యాదవ్ శ్రీకాంత్ రెడ్డి పర్వతాలు గోపని భీమయ్య పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత రాజకీ యాల్లో ఆధునికతకు బాటలు వేసిన దూరదృష్టి నాయ కుడు. సమాచార సాంకేతిక రంగాన్ని దేశంలోకి తీసుకువచ్చి యువతకు కొత్త అవకాశాలు కల్పించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రజలకు అధికారాలను అందజేశారు. యువజన శక్తి, మహిళా శక్తి అభివృద్ధి పట్ల రాజీవ్ గాంధీ చూపిన కృషి మరువలేనిది" అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


# పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాలలో తుంగతుర్తి రవి పర్యటన

- వరద ముంపు ప్రాంతాలలో నూతన డ్రైనేజీలను నిర్మించండి
- వర్షపు నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- సంబంధిత అధికారులకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి






**నేటి ప్రభాత సూర్య: మేడిపల్లి:( ఆగస్టు 20 బుధవారం)**
కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పలు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి,ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీల వెడల్పు పెంచుతూ, అవసరమైన చోట నూతన డ్రైనేజీ పైప్ లైన్ లు వేయాలని,వర్షం నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏ ఈ,ఇతర వర్కింగ్ ఇన్స్పెక్టర్లకు తుంగతుర్తి రవి సూచించారు. అంతేకాకుండా డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు రాకుండా ప్రజలు కూడా తమ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు, అధికారులు మున్సిపల్ సిబ్బంది వివిధ కాలనీలా అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళా సంఘంలో అవినీతి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

-పెరుమండ్ల అంజయ్య డిమాండ్
-యాచారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం
-వారం రోజులైనా చర్యలు తీసుకోకపోవడం ఏమిటి అంతర్యం



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 20)**
మండల పరిధిలో చౌదర్పల్లి గ్రామంలో డ్వాక్రా సంఘం గ్రూపులో సుమారు రెండు కోట్ల కుంభకోణం జరిగిందని, యాచారం ఎస్బిఐ బ్యాంకు ముందు డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టారు. సుమారు వారం రోజులైనా విలేజ్ కీపర్ పై చర్యలు తీసుకోలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం యాచారం ఎస్బిఐ మేనేజర్ మాన్యా నాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మల్కిజ్ గూడ వి బి కే, చట్టపరంగా అవినీతి తేలిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వాపోయారు. సుమారు వారం రోజుల క్రితం చౌదర్పల్లిలో ఫోర్జరీ సంతకాలతో రెండు కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించిన, ఇప్పటివరకు ఏపిఎం రవీందర్, సీసీలు, బ్యాంకు మేనేజర్ తేల్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కాయ కష్టం చేసి, డ్వాక్రా మహిళా సంఘంలో రుణాలను చెల్లించమని, వి బి కే లకు డబ్బులిస్తే, కట్టకపోవడం చాలా దుర్మార్గమన్నారు. అటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బ్యాంకు మేనేజర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ పుష్ప, సొంటి రాములు, మణికంఠ గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 20:**
మందమర్రి పట్టణంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, నాయకులు పైడిమల్ల నర్సింగ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు, ఎండి సుకూర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, బుర్ర ఆంజనేయులు, మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, మహంతు అర్జున్, బండి శంకర్ గౌడ్, ఎండి చోటే మియా, సట్ల సంతోష్, మంతెన భూమయ్య, సుద్దాల రాజకుమార్, వేముల శ్రీనివాస్, దుర్గం ప్రభాకర్, ఎండి షరీఫ్, సోదరి తిరుపతి, సురేందర్, రాజేష్, గణేష్, లక్ష్మణ్, మల్లేష్, కిరణ్, సతీష్, సాయి, దేవేందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మస్కు నరసింహ
- తన చిన్నతనంలోనే దేశ ప్రధానిగా బాధ్యతలు
- ఆనాడు దేశభద్రతకు కృషి
- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని గెలిపిద్దాం



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 20):**
ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎంపిక చేయడం యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నరసింహ హర్ష వ్యక్తం చేశారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కనరసింహ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా.. రోగులకు అరటి పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ కుటుంబంలో మూడవ వ్యక్తిగా, 1984 సంవత్సరంలో తల్లి ఇందిరా గాంధీ హత్య తర్వాత, రాజీవ్ గాంధీ దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటికి ఆయన వయసు 40 సం. ఇంత చిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యత తీసుకోవడం, ప్రజలకు సేవ చేయడం, దేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, ఎంతో కృషి ఉందని తెలిపారు. ఆయన నాయకత్వంలో దేశ భద్రతకు కృషి చేయడం జరిగింది. విద్యను అందుబాటులోకి తేవడానికి ఆయన ఎంతో కృషి చేశాడు. ఆర్థిక సంస్కరణలు పేద ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేశాడు. పంచాయతీరాజ్ వ్యవస్థని దేశంలో మరింత అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. ఆయన సేవలు దేశానికి ఎంతో మేలు చేశాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గులాం అక్బర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం, ఎండి రన్ని, రెడ్డి వెంకట్ రెడ్డి, బుచ్చయ్య గౌడ్, పాశం జయప్రకాష్, బోయిని శ్రీను, బోయిని వెంకటేష్, కొండాపురం అంజయ్య, గడల అంజయ్య, రఘు మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం నిర్వాహకులకు శుభవార్త




- గణేష్ ని మండపం, కరెంటు పర్మిషన్ లేదని ప్రకటన
- ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు
- డీజే కు అనుమతి లేదు..
- నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి
- నిర్వాకులు గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకోవాలి
- బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటాం
- సీఐ నందీశ్వర్ రెడ్డి

**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 20):**
వినాయక చవితి, ప్రకృతి పరమైన పండగ, ఈ పండుగను ప్రజలు సుఖశాంతులతో, శాంతి భద్రతలతో నిర్వహించుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు పిలుపునిచ్చారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో గణేష్ నవరాత్రుల సన్నహాక సమావేశం యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అధ్యక్షతనతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ,. గణేష్ మండపం వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. కరెంటు తీసుకునేటప్పుడు కరెంటు అధికారులను సంప్రదించాలని కోరారు. నాణ్యమైన వైర్లను మండపాల దగ్గర వాడుకోవాలని సూచించారు. బెండింగ్ వైర్ కాకుండా, సుతిలితో వాడుకోవాలన్నారు. మండపం స్థలాన్ని ఇతరుల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదు. గ్రామ సెక్రెటరీలో సహాయం పొందాలి. మండపాల వద్ద ప్లాస్టిక్ నివారణపై చర్యలు తీసుకుంటాం. ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదు. మండపం వద్ద సినిమా పాటలు పెట్టుకోకూడదు. భక్తి పాటలే పాడాలి. భక్తి పాటలతో భక్తులు భజనలు చేయాలి. కులమతాలకతి అతీతంగా వినాయక చవితిని జరుపుకోవాలని ఏసీపీ నిర్వాకులతో మాట్లాడారు. డీజే కు అనుమతి లేదని పోలీసులు ప్రకటించారు. ఒకవేళ డీజె గనక పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు చెప్పారు. రాచకొండ కమిషనర్ పరిధిలో గణేష్ ని శోభయాత్ర నిర్వహించాలన్నారు. మండపాల వద్ద ఎవరైనా మద్యం సేవించరాదు, శాంతి భద్రతలు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. 24 గ్రామపంచాయతీలలో గతంలో 217 మండపాలు పెట్టినట్లు సమాచారం అందించారు. 2025 సంవత్సరంలో గణేష్ మండపాలు ఎన్ని పెట్టారో గ్రామ సెక్రెటరీల ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. నిర్వాహకులు ప్రజలకు పోలీసులకు భక్తులకు అందుబాటులో ఉండి, వినాయకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీ సీఐ టి సత్యనారాయణ, ఎస్సై ఉయ్యాల మధు, సత్యనారాయణ, ఎంపీడీవో కే రాధా రాణి, ఎంపీఓ శ్రీలత, యాచారం డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సాగర్, యాచారం కరెంటు డిపార్ట్మెంట్ కుమార్ చారి, నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నేటి ప్రభాత సూర్య: మేడిపల్లి,( ఆగస్టు 20 బుధవారం)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,ఐదో డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,పాల్గొని రాజీవ్ గాంధీ, చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,భారత దేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీ, చేసిన సేవలను స్మరించుకొని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి- బ్లాక్ కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు, రాసాల వెంకటేష్ యాదవ్, భూక్య సుమన్ నాయక్, బొమ్మకు కళ్యాణ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మకు రమేష్, నర్సింగ్ రావు గుప్తా, దేవరకొండ వీరాచారి, పుల్లకండ్ల జంగారెడ్డి, తోటకూర రవీందర్ యాదవ్, దాన గళ్ళ యాదగిరి, శ్రీరాముల జ్ఞానేశ్వర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, బొమ్మకు శ్రీశైలం ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఏమ్మే జంగయ్య అనారోగ్యంతో మృతి

- ఆయన మృతి పార్టీకి తీరని లోటు
- శోకసంద్రం లో కుటుంబ సభ్యులు
- అంత్యక్రియలు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- నివాళులర్పించిన సిపిఎం నేతలు



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 20):**
మండల పరిధిలో నల్లవెల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నేత ఎమ్మే జంగయ్య కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ, బుధవారం అకస్మాత్తుగా మృతి చెం దాడు. ఆయన ప్రార్థివతీయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య, మండల కమిటీ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, ఉడుతల జంగయ్య, తావు నాయక్, సీనియర్ నాయకులు కానమోని సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ బొల్గం శ్రీశైలం, గారల వెంకటేష్, యెమ్మే చంద్రయ్య, పాలకూర్ల జంగయ్య, దొడ్డమోనీ మహేష్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్నికి పరామర్శించి ప్రాగాడ సానుభూతి తెలిపారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పైన, సిపిఎం పార్టీ తీసుకున్న కార్యక్రమంలో పాల్గొనే వాడు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**కొత్తూరు, ప్రభాత సూర్య (ఆగస్టు 20)**
కొత్తూరు పట్టణ కేంద్రంలో రూయిక ఓయో లాడ్జ్ లొ మంగళవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి. కేశంపేట్ మండలం సంగెం గ్రామానికి చెందిన మృతుడు జోగన్న గూడెం రమేష్ 37, మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో వాళ్లకి పని ఉన్నందున బయటికి వెళ్తున్నానని చెప్పి. కొత్తూరు రూయికా ఓయో లాడ్జ్ లో రూమ్ అద్దెకు తీసుకొని మంగళవారం రాత్రి మద్యం సేవించి హనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు, మృతుడి భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి. విచారణ జరుపుతున్నట్లు కొత్తూరు సిఐ నరసింహారావు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు20) :**
కేశంపేట మండలంసంగెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది జోగన్నగూడెం రమేష్ అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వారు 5,000 రూపాయలు చొప్పున మొత్తం రూ.10,000 అందజేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చిరు, బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి పక్షాన నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇబ్రహీం, కుమ్మరి నవీన్, కుమ్మరి సురేష్, పుట్టొనిగూడెం అర్జునయ్య, కందురి చంద్రమౌళి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
SPORTS స్పోర్ట్స్



# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

క్రికెటర్ సునీల్ గవాస్కర్

**ముంబై :** ఆసియా కప్ కోసం టీమ్‌ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్‌ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు.



# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

**ముంబై :** టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే



అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివరకు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు- ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ-20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో పడిపోవడం ఖాయం.

# శ్రేయస్‌కు చోటు దక్కపోవడం అన్యాయం

## మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప



ముంబై : యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరఫున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.

# యశస్వి జైస్వాల్‌కు ఛాన్స్ దక్కకపోవడం ఆశ్చర్యకరం

## టీమిండియా స్పిన్నర్ అశ్విన్ రవిచంద్రన్



**ముంబై :** ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శుభ్‌మన్‌గిల్‌ను వైస్‌కెప్టెన్‌గా తీసుకుని జట్టులోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు నుంచి తప్పించింది. ఈ నిర్ణయంపై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు-కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో టెస్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత టెస్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టుకు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం.

# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది.



నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
CINEMA సినిమా



# కామెట్స్ పట్టించుకోను!

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ వెర్షన్‌లో తొలగించినట్లు సమాచారం.ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు.





# బాలయ్య 'బాబు' వస్తున్నాడు!

## మంచి లవ్‌స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.